లోపలి పేజీలలో......

క్షేత్రంలో జరిగిన నష్టాన్ని సరిదిద్దుతాం 8 లో...

కడప రేణిగుంట జాతీయ రహదారి పనులు పూర్తి చేయండి ...... 8 లో

నీటిఎద్దడి లేకుండా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం :బిటెక్ రవి ..... 6లో



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 13 మార్చి, 2025 | 8 పేజీలు

జిల్లాలో పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ప్రణాళికలో భాగంగా ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి 10వ తరగతి పరీక్షల నిర్వహణ, కలెక్టర్ల కాన్ఫరెన్స్, స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర, సానుకూల ప్రజా అవగాహన, పి-4 మోడల్ సర్వే అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీసీకి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పి విద్యాసాగర్ నాయుడు, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 25 వరకు ప్రజల విలువైన అభిప్రాయాలను సేకరించడానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసిందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించి సర్వేను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఈనెల 17 నుంచి 31 వరకు జిల్లాలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. పరీక్ష నిర్వహణలో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ వీసీలో డీఆర్ఓ మధుసూదన్ రావు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు

సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈనెల 17వ తేదీ నుండి మార్చి 31 తేదీ వరకు జరుగనున్న పదవ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం అమరావతి నుండి...పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, కలెక్టర్ కానవరెన్స్ ,స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ అధికారులు, విద్యా శాఖాధికారులు, సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్

2

వైవియూ విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో నిలవాలి

వైవీయూ కళాశాల ఉత్సవం, వ్యవస్థాపక దినోత్సవంలో మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్

విశాలాంధ్ర-కడప వైవీయూ : విద్య పరిశోధన ప్రమాణాలకు నెలవైన యోగి వేమన విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్, డా. పసుపులేటి శంకర్ ఆకాంక్షించారు. వైవీయూ 19వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం డా. ఏపీజే అబ్దుల్ కలాం కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో బుధవారం అతిథుల జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్, డా. పసుపులేటి శంకర్ మాట్లాడుతూ సాధించాలనే తపన, సంకల్పబలం ఉన్నవారే విజేతల జాబితాలో నిలుస్తారన్నారు. ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. చరిత్రలో మీకో పేజీ ఉండేలా మీ ప్రణాళికలు ఉండాలన్నారు. ఆకాశంలో ఎగిరే గాలిపటం మీరైతే దానికి ఉన్న దారం మీ తల్లిదండ్రులని దిశా నిర్దేశం చేస్తూ మిమ్మల్ని కాపాడుకుంటూ ఉంటారనే విషయాన్ని నిత్యము గుర్తుంచుకోవాలన్నారు. వైవీయూ ప్రమాణాలకు పరిశోధనలకు మేలి ముత్యం లాంటిదని స్పష్టం చేశారు. వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య యస్. రఘునాధ రెడ్డి ప్రారంభ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విశ్వ విద్యాలయాల వార్షిక నివేదిక కు నివేదించారు. విద్య పరిశోధనలో విశ్వవిద్యాలయంలో అద్వితీయమైన ప్రగతిని సాధించిందన్నారు. విద్యాలయ అధ్యాపకులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు, ప్రాజెక్టులు, పేటెంట్లు తెచ్చారన్నారు. నలుగురికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వచ్చాయని, అంతర్జాతీయ ఫెల్లోషిప్లు, ఎనిమిది మందికి పేటెంట్లు లభించాయన్నారు. ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఈ ఏడాదిలో 56 మంది స్కాలర్లకు పీహెచ్డీ అవార్డులు ఇచ్చామన్నారు.పీఎం ఉష ద్వారా

2

స్కౌట్స్ అండ్ గైడ్స్

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర-రాయచోటి: స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ పి విద్యాసాగర్ నాయుడు కోరారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా కార్యక్రమాలను జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరం సమీపంలోని అర్చన విద్యాసంస్థల యందు జరుగుచున్నాయి. బుధవారం శిక్షణా శిబిరాన్ని ఎస్ పి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ విద్యార్థులలో దేశ భక్తి, నైతిక విలువలు, సామాజిక సేవ పెంపొందడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేరాలన్నారు. ఎస్ పి విద్యాసాగర్ నాయుడును దుస్సాలువలతో అర్చన విద్యాసంస్థల అధినేత డా.మదన మోహన్ రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చన స్కూల్స్ డైరెక్టర్ లక్ష్మీ, ఏఎస్ఓసి లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు మార్ల ఓబుల్ రెడ్డి, నాగరాజ, గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, స్వర్ణలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి) సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ టెన్త్ పరీక్షలకు సంబంధించి సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 619275 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. మొత్తం 3450 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పరీక్షా కేంద్రాలలోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేదించినట్టు స్పష్టం చేశారు. పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్ లు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సివిస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... పదవ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలపై ప్రజాఅభిప్రాయాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అజరతయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారిని రాజ్యలక్ష్మి, డీఈవో శంషుద్దీన్,జడ్పీ సీఈఓ ఓబులమ్మా, డి.ఆర్.డి.ఎ పిడి ఆనంద్ నాయక్,మెప్మా పిడి కిరణ్ కుమార్ అధికారులు పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,తదితర అధికారులు పాల్గొన్నారు.

వైవియూ విద్యార్థులు....

(మొదటి పేజీ తరువాయి)రూ. 3.49 కోట్ల ప్రాజెక్టులు వచ్చాయన్నారు. వై.వి.యు.ఉపకులపతి ఆచార్య పి. ప్రకాష్ బాబు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు.విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు ఆచార్య చంద్రమతి శంకర్, డా.ప్రశాంతి మాదక్క, పి.ముజీనా బేగం, పలు విభాగాల డీన్ లు ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య రమాదేవి, ఆచార్య ఎ.జి.దాము, ఆచార్య వై.సుబ్బరాయుడు, ఆచార్య చంద్ర ఓబుల రెడ్డి, అధ్యాపకులు పాల్గొని అతిధులతోపాటు పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కమిటీల కన్వీనర్లు, సభ్యులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల భూమిని ఆక్రమించిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, సంబేపల్లి గ్రామంలో నివాసం ఉండే చాట్ల సంపూర్ణ అనే దళిత మహిళకు సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామ పరిధిలోని ఖాతా నెంబర్ 830, సర్వే నెంబర్ 1011-5 లో 0.37 సెంట్లు, సర్వే నెంబర్ 1012-3లో 4 ఎకరములు భూమి కలదు, ఈ భూమిలో ఏ ఆర్ ఈ జీ ఎస్ అనే ప్రభుత్వ పథకం సహాయంతో మామిడి చెట్లను తీసుకొని, మామిడి తోటగా అభివృద్ధి పరుచుకుని, ఆ తోటలో అంతర పంటగా వేరుశనగ, కంది, ఉలవ పంటలను పండించుకుంటూ జీవనం సాగిస్తున్నది, ఈ క్రమంలో ఈ దళిత మహిళ మామిడి తోటకు ప్రక్కనే ఉన్నటువంటి అగ్రకులానికి సంబంధించిన వ్యక్తికి కొంత భూమి కలదు, ఏదో విధంగా దళిత మహిళను భయభ్రాంతులకు గురిచేసి ఆ దళిత మహిళ యొక్క మామిడి తోటను తన పొలంలో కలిపేసుకోవాలనే అగ్రకుల అహంకారంతో.. రెవిన్యూ రికార్డుల పరంగా ఎటువంటి ఆధారాలు లేకపోయినా, దళిత మహిళకు సంబంధించిన తోటలో.. ఇంతవరకు నాకు భూమి ఉన్నది నీవు ఏం చేసుకుంటావో చేసుకోపో.. ఇప్పుడే నేను కంచె వేసుకుంటాను అని తన అనుచరులతో బెదిరిస్తూ, దళిత మహిళను కులం పేరుతో దూషిస్తూ, అక్రమంగా కంచెను ఏర్పాటు చేసి కంచె లోపల ఉన్నటువంటి చెట్లను అతికిరాతకంగా నరికేసి, ఈ భూమి నాది అంటూ తోటను ఆక్రమించుకున్నాడు, నిస్సహాయురాయులైన ఆ దళిత మహిళ భయభ్రాంతులకు గురి అయ్యి, తన భర్త చాట్ల వీరయ్య సహాయంతో స్థానిక సంబేపల్లి ఎమ్మార్వో గారికి, సంబేపల్లి ఎస్సై గారికి అక్రమంగా తన తోటను ఆక్రమించి, మామిడి చెట్లను నరికేశారు అని విన్నవించి నాకు న్యాయం చేయవలసినదిగా కోరింది.ఇది జరిగి నాలుగు రోజులవుతున్నా ఇంతవరకు సంబంధించిన అధికారులు ఎవరూ స్పందించకపోగా ఆ దళిత మహిళనే అవమానకర రీతిలో మాట్లాడి నువ్వే నీ చెట్లను నరుకున్నావేమో అని హేళనగా మాట్లాడి మనోవేదనకు గురి చేసినారు,నిస్సహాయురాలై తనకు న్యాయం చేయమని అధికారులను వేడుకోగా దళిత మహిళ పట్ల అధికారులు హేళన చేస్తూ అన్న మాటలను.. బహుజన సమాజ్ పార్టీ తరపున ఖండిస్తూ.. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేస్తూ.. తక్షణం ఆక్రమణకు గురైన దళిత మహిళ భూమిని తిరిగి ఆమెకు చెందేటట్లు చేసి, మామిడి చెట్లు నరికిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, నష్టపరిహారం ఇప్పించవలసినదిగా అధికారులను కోరుకుంటున్నాము.

యువత పోరుబాటకు తరలి వెళ్లిన నాయకులు

విశాలాంధ్ర-చెన్నూరు : గత ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఏవైతే ముఖ్యమంత్రి హామీ ఇచ్చారో వాటన్నింటినీ ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చాలని వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో చెన్నూరు మండలానికి చెందిన వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం నాయకులు భారీగా తరలి వచ్చినట్లు కమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సి విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల ప్రచార కమిటీ అధ్యక్షులు దేవగుడి భాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ రాజ్ శాఖ అధ్యక్షుడు, జనార్దన్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామాంజనేయులు రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరుబాటకు వెళుతూ విద్యార్థి విభాగం నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఎన్నో వాగ్దానాలను చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు త్రైమాసిక ఫీజు రియంబర్మెంట్, అదేవిధంగా వసతివేన కింద ఇవ్వాల్సిన 4600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. అలాగే నె నిరుద్యోగ యువతకు నెల నెల 3000 నిరుద్యోగ భృతి. కొత్త మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని విద్యార్థుల వారి తల్లిదండ్రులు నిరుద్యోగ యువతతో కలిసి కడప కలెక్టర్ కార్యాలయం నందు బుధవారం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ, వైఎస్ఆర్సిపి చంద్రబాబు పాలన పై నిరసనగలం వినిపించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో తన మాయ మాటలతో అటు ప్రజలను, ఇటు నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేయడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హాస్టల్లో ఉన్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన, తో పాటు ,అమ్మ ఒడి, పథకాల ద్వారా పేద విద్యార్థులను ఆదుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలకు, కూటమి ప్రభుత్వానికి ఆకర్షితులై గత ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రం ఎట్లున్న తన తెలివితేటలతో, తన అనుభవంతో సంపదను సృష్టించి ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పడం జరిగిందన్నారు. తీరా గద్దెనెక్కిన పిమ్మట రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ పరిస్థితి బాగాలేదని చెప్పడం దారుణమన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను ఆయన తుంగలో తొక్కడం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ హామీలపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నిస్తా ప్రశ్నిస్తా ప్రభుత్వాన్ని నిలదీస్తా అనే పవన్ కళ్యాణ్ కు ఇప్పుడు ఇచ్చిన హామీలపై ప్రశ్నించడం లేదని వారు కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక లెక్క, ప్రభుత్వంలో లేనప్పుడు మరో లెక్కన మాట్లాడడం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకే దక్కిందని ఊసరవెల్లి కంటే రంగులు మార్చడం వీరికే సాధ్యమని వారు తెలిపారు. ప్రతిపక్షం మేమే, అధికారపక్షం మేమే అన్నప్పుడు, ప్రజల పక్షం మేమేనని ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని వారు కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. కూటమి ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా, విద్యార్థి వ్యతిరేక పాలనపై ఉద్యమ బాట సాగిస్తామని ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వెళుతున్నట్లు వారు తెలియజేశారు. ఇందులో, మహేష్, విజయ్ భాస్కర్ రెడ్డి, పెద్ద ఎత్తున నియోజకవర్గ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

నిజాయితీ కూడిన వ్యాపారవేత్త కావేట బోడే.రామచంద్రయాదవ్

విశాలాంధ్ర -అట్లూరు: బోడే.రామచంద్రయాదవ్ పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు గత జనవరి 26 తేదీన కాలంచేసిన బియ్యం వ్యాపారి యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. కావేటిరమేష్ యాదవ్ వారి తండ్రి కీ.శే.నారాయణ యాదవ్ చిత్రపటానికి స్థానిక బాలాజీ హరివిల్లు అపార్ట్మెంట్ యందు పుష్పమాల,నివాళులర్పించిన బోడే.రామచంద్రయాదవ్.విద్యా,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ రంగాల్లో యాదవులు,బిసిలు రాణించాలని,అభివృద్ధి చెందాలని తాను సహకరిస్తానని అన్నారు.కార్యక్రమములో జాతీయ బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తియ్యం రామసుబ్బయ్య, యాదవసంఘం రాష్ట్ర కార్యదర్శి జెట్టి బోయిన సింగరయ్య, మాజీ సర్పంచ్ లు బాలచెన్నయ్యయాదవ్,చిన్నకేశంపల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్స్ ఉంటాం. నరసింహులు యాదవ్,నాగేశ్వర రావు, వెంకటసుబ్బయ్య,లెక్చరర్ సంటెయ్య,చిట్టి బోయిన రాజా, శ్రీనివాసులు,బ్రహ్మయ్య యాదవ్,యాదవ్ యువత : వాకావాసు యాదవ్,సునీల్ యాదవ్,సరస్వతీ స్కూల్ సుబ్రమణ్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులకుమధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మండల వ్యవసాయ అధికారులు 33 మంది రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష మరియు శిక్షణ ఇవ్వడం జరిగింది. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు, ప్రయోజనాలు, విస్తరణ కార్యక్రమాలు ఈ పంట సోషల్ ఆడిట్, ప్రకృతి వ్యవసాయం, రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ, పీఎంకిసాన్ ప్రయోజనాలు, 365 రోజులు పంటలు సాగు, వివిధ పంటలలో ఆశించిన తెగుళ్ళ, పురుగులు నివారణకు చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలు, భూమి లోపలి పొరల్లో జీవ వైవిధ్య సంరక్షణ, రసాయనిక ఎరువులు అందుబాటులొ వుంచడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. సిబ్బందికీ అవగాహణ కల్పించడం జరిగింది. క్షేత్ర స్థాయి సమస్యలు గురించి తెలుసుకోవడం జరిగింది సాంకేతిక వ్యవసాయ అధికారిణి బి.మాధురి పాల్గొన్నారు.

వికలాంగులకు ఇంటి స్థలం సాగుభూమి ఇవ్వాలి

ఆఫీసుల చుట్టూ తిరిగిన కరుణించని అధికారులు

విశాలాంధ్ర - బద్వేలు : సరైన సహకారం లేక నిర్భాగ్యులైన దుర్భర జీవితం గడుపుతున్న వికలాంగులకు ఇంటి పట్టాలు సాగు భూములు ఇవ్వలేని అధికారుల వైఖరి మార్చుకోకపోతే చరిత్ర హీనులు అవుతారని వికలాంగుల ఇండ్ల స్థలాల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. బుధవారం నాడు బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ఇంటి స్థలాలు సాగు భూములు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగులు ఎన్నో స్థానాల పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎం రమణ షేక్ కదిరుల్ల, నాయకులు మురళి వెంకటసుబ్బయ్య ప్రసన్న ఖాదర్ బాషా గురయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు మాకు ఇంటి స్థలాలు సాగు భూములు కేటాయించండి అని కార్యాలను చుట్టూ అధికారాల చుట్టూ ప్రదర్శనలు చేసిన మా గోడును పట్టించుకోకపోవడం శోషనీయమని వారు పేర్కొన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 17న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి 400 50 పై సిలువ అప్లికేషన్లు అప్పుడు ఏఓ గారికి ఇచ్చామని వాటిపైన ఇప్పటికీ అధికారులకు స్పందన లేకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఆర్డీవో గారు చొరవ తీసుకొని మేము పెట్టిన అప్లికేషన్లకు వెంటనే ఎంక్వయిరీ జరిపి మాకు ఇంటి స్థలాలు సాగుభూములు ఇవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీకాంత్ రెడ్డి, అమరనాధ రెడ్డి, చింతల రామచంద్రా రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు కేక్ కట్ చేసి,కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైయస్ఆర్‌సీపీ లక్ష్యమని, అధికారంలో ఉన్నా. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పోలీసు వారి నిబంధనల మేరకు శాంతియుతంగా, విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాధ రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, మదనపల్లె నియోజక వర్గ వై సిపి ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి, జిల్లా పరిధిలోని పలువురు నేతలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపిని ప్రజలు నమ్మే స్థితిలో లేరు

యువతకు న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమే -మీడియా సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులు

విశాలాంధ్ర -రాజంపేట: అవినీతి పార్టీ పుట్టినరోజు నాడు పోరు ఎందుకు అని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రశ్నించారు. బుధవారం పార్లమెంటు క్యాంప్ కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నవ మాసాల పాటు కూడా కూటమి ప్రభుత్వం పరిపాలనను వైసీపీ భరించలేకున్నారని ఆరోపించారు. యువత కు న్యాయం చేస్తున్నది తమ ప్రభుత్వమేనన్నారు.అందుకే ప్రతి పక్షంలో ఉన్నపుడు, అధికారంలో ఉన్నపుడు పట్టభద్రులు తమను గెలిపించారన్నారు.యువతను అడ్డం పెట్టుకొని అక్రమాల పార్టీ నాటకాలు ఆడుతోందని విమర్శించారు.జగన్నాటకాలు చూసే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. వైసిపి ఏ పోరు చేసినా ప్రజా మద్దతు ఉండదని, రాష్ట్రంలోని నిరుద్యోగుల భవిష్యత్తు కోసం నిత్యం తపించే నాయకుడు చంద్ర బాబు నాయుడేనని అన్నారు. యువతకు ఆదర్శంగా యువ నేత నారా లోకేష్ నిలుస్తున్నారన్నారు. యువతకు ఎవరు ఏం చేశారో ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనమన్నారు.అవినీతి, అక్రమాలు కప్పి పుచ్చుకునేందు కే ఈ నాటకాలు ఆడుతున్నారని వైసిపి యువత పోరుపై ఆయన ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, నందలూరు మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ లు కొల్లి రెడ్డయ్య నాయుడు, పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ సమన్వయకర్తగా కలప రవి

విశాలాంధ్ర- పీలేరు : పిఠాపురం (చిత్రాడ)లో నిర్వహించబోయే జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకల నిర్వహణలో భాగంగా పీలేరు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ సమన్వయకర్తగా ఒకరిగా పార్టీ అధిష్టానం నియమించిందని కలప రవి తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్స వేడుకలకు సమన్వయకర్తగా నియమించిన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ మరియు అన్నమయ్య జిల్లా సమన్వయకర్త అతికారి క్రిష్ణ మరియు పీలే నియోజవర్గ ఇన్చార్జి బెజవాడ దినేష్ జనసేన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు.

మాలలకు అన్యాయం చేసే ఏ కమిషన్ లు అక్కర్లేదు

మాలమహానాడు సంఘం

విశాలాంధ్ర- పీలేరు: మాలలకు అన్యాయం చేసే ఏ కమిషన్ లు అక్కర్లేదని పీలేరు మాలమహానాడు సంఘం పేర్కొంది. మాలమహానాడు సంఘంమాలలకు అన్యాయం చేసే రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ వర్గీకరణ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ తుమ్మల ధరణ్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ఎన్.డి.ఏ. మంత్రి మండలిని డిమాండ్ చేశారు నేడు పీలేరులో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన మాలమహానాడు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు రాష్ట్రంలో మెజార్టీ జనాభా 20% పైగా జనాభా కలిగిన మాలలకు కేవలం 7.5 రిజర్వేషన్ కేటాయించి విద్యా ఉద్యోగ రంగాలలో అడ్డుకోవడానికి ఈ నివేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు ప్రస్తుతం సభ కమిషన్ నివేదిక రాజ్యాంగ నిబంధనలు దీని పైన గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు ఉల్లంఘించే విధంగా ఉందన్నారు కార్యక్రమంలో కొప్పుల వినయ్ కుమార్, వై. కార్తీక్, నీలా మనోజ్ కుమార్,టి.ప్రభు దేవా, దుబ్బా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు 15వ వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వైఎస్సార్సీపీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి ఆవిష్కరించారు.మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించి నాయకులువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు సతీష్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ఆర్సీపీ పార్టీ ముఖ్య ఉద్దేశమనిఅధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు మన జగన్మోహన్రెడ్డి అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో జరిగిన వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, పులివెందుల ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హల్ గంగాధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నూర్ భాషా సంఘం చైర్మన్ ఓతూరు రసూల్, నూరుల్లా,కౌన్సిలర్ కోడి రమణ లక్ష్మీ ప్రసన్న, భార్గవి, శ్యామలాదేవి, తదితరుల కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మా నన్ను ఎందుకు వదిలి వెళ్ళిపోయావు

విశాలాంధ్ర- రాయచోటి: అమ్మ నన్ను ఎందుకు కన్నావు నన్ను వదిలి ఎలా వెళ్ళిపోయావు నీకు మనసు ఎలా అనిపించింది. నీకు నేను బరువు అయ్యానా అలాంటప్పుడు నన్ను ఎందుకు గర్భంలో 9 నెలలు మోసావు అని మాటలరాని పసికందు ఏడుస్తూ ఉంటే చూసిన ప్రతి ఒక్కరి హృదయం చలించిపోతున్నది. అన్నమయ్య జిల్లా మొలకలచెరువు ఉమాశంకర్ కాలనీ ఆదర్శ పాఠశాల సమీపంలోని గుట్టలో మూడు నాలుగు దినముల నవజాత ఆడ పాపను సంచిలో పెట్టి వదిలి వెళ్ళిపోయారు. అటువైపు వెళ్లినవారు సంచిలో ఉన్న పాప ఏడుపు గుర్తించి వెంటనే పోలీసులకు, ఐసిడిఎస్ అధికారులకు తెలియజేశారు. ప్రస్తుతం పాప ఐసిడిఎస్ లో ఉంది. నెల రోజుల్లోపు తల్లిదండ్రులు వచ్చి తీసుకెళ్లవచ్చునని, లేకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరైనా ముందుకు వస్తే దత్తత ఇవ్వబడునని ఐసిడిఎస్ అధికారులు ప్రకటించారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి

పాలాభిషేకం చేసిన పంచాయతీ కార్మికులు

:విశాలాంధ్ర- పీలేరు : పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పీలేరు పంచాయతీ కార్మికులు పాలాభిషేకం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో గత 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతూ ప్రతిరోజు నిత్యం కోట్ల మందికి సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలు గుర్తించి వేతనాలు పెంచి వారిని ఆదుకోవాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో తన గళాన్ని వినిపించడం హర్షణీయమని అన్నారు.పీలేరు పంచాయతీ కార్యాలయంలో ఈవో వై. గురు మోహన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి (పురుషోత్తం రెడ్డి) పాల్గొన్నారు. వారితోపాటు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు, పంచాయతీ కార్మికులు పాల్గొని ఎమ్మెల్యే చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. పంచాయతీ కార్మికుల పక్షపాతిగా, వారి పక్షాన నిలబడి పీలేరు ఎమ్మెల్యే ప్రస్తావించడం ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం సంతోషంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామ్మూర్తి, ఆర్టీసీ ఎన్ఎంయు పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి, ప్రముఖ టిడిపి నాయకులు పోలిశెట్టి సురేంద్ర, రాజంపేట పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, ఏపీ ఎంప్లాయిస్, అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకటరామయ్య, పులి రెడ్డప్ప, ఓబులేసు, చిట్టెమ్మ, రాణెమ్మ, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం పాటలో 21 లక్ష 93 వేల రూపాయలు ఆదాయం

విశాలాంధ్ర -కలికిరి: మండల కేంద్రంలో గురువారం కలికిరి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి జి అశోక్, ఈవో పిఆర్డి మహమ్మద్ రియాజుద్దీన్, సర్పంచ్ ఎల్లయ్య ,యోగేష్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో వారపు సంత, జంతువధశాల మాంసం అంగళ్లు, దినసరి కూరగాయల మార్కెట్లు , ప్రైవేటు బస్టాండ్, కు సంబంధించి ప్రజల నుండి బహిరంగ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా మదనపల్లి నుండి డివిల్పిఒ నాగరాజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవారపు సంత వేలం పాటలో బి అశోక్ కుమార్ రెడ్డి 16 లక్షల రూపాయలు, దినసరి కూరగాయల మార్కెట్ కు సంబంధించి ఎస్ అల్లాఫుద్దీన్ 3 లక్షల రూపాయలు, ప్రైవేట్ బస్టాండ్ సంబంధించి ఎస్ ఇస్మాయిల్ రెండు లక్షల, మూడు వేల రూపాయలు, జంతువధశాల మాంసపు అంగలకు సంబంధించి ఎల్ రాజా 90 వేల రూపాయలు, గ్రామపంచాయతీలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ కు సంబంధంతో కలిపి మొత్తం 20 25 - 2026 సంవత్సరానికి సంబంధించి 21 లక్ష , 93 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

జిల్లా అధికారులు దళితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దళితుల భూములే టార్గెట్గా చేస్తూ దళితుల భూములను అన్యాక్రాంతం చేస్తున్న వీఆర్వోపై చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలంటూ ప్రముఖ డాక్టర్ మునిశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు ఎమ్మార్వోలు మారారు కానీ ఖాజీపేట మండలంలో పనిచేస్తున్న వీఆర్వో బాబు మాత్రం 25 సంవత్సరాలుగా కాజీపేట మండలంలోని పనిచేస్తూ దళితులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు దళితులు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులను అడ్డం పెట్టుకొని అక్కడే పని చేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా అక్కడే పని చేస్తూ అక్కడ పనిచేస్తున్న అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి దొంగ పాస్ పుస్తకాలను కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఎక్కడో గల్ఫ్లో పనిచేస్తున్న అతని పేరున పాస్ పుస్తకాలు తయారుచేసిన ఘనత అతనిపై ఉందని తెలిపారు. ఇంత చేస్తున్న ఇతనిపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఇతను పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతనిపై చర్యలు తీసుకోకపోవడంతో వీఆర్వో రెచ్చిపోవడంతో బాధితులు తలలు పట్టుకుంటున్నారని అన్నారు. గతంలో కూడా తుడుముల దీన్నే కు చెందిన దళిత మహిళ స్వర్ణలత ఎస్సీ ఎస్టీ చైర్మన్ కారం శివాజీని కలిసి అర్జీ రూపంలో అందించాలని గుర్తు చేశారు. 2015 నుండి 2017 వరకు రెవిన్యూ ఆన్లైన్లో ఎంతమంది పేర్లు మార్చారు అన్నది పరిశీలిస్తే అతని భాగోతం బయటపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలానే గతంలో కూడా పత్తూరుకు చెందిన వికలాంగ దళిత మహిళ బేరి చంద్రకళ వద్ద లంచం తీసుకొని పాసుబుక్కులు ఇచ్చారని అయితే ఆమె బ్యాంకుకు వెళ్లి లోన్ కావాలంటూ బ్యాంక్ అధికారులను కోరిందని పరిశీలించిన బ్యాంక్ అధికారులు ఇవి తప్పుడు పత్రాలని ధృవీకరించారని తెలిపారు. ఇలానే దాదాపు 25 మందికి ఇలానే చేశారని తెలిపారు. దయఉంచి ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారించి ఎంతోమంది దళిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

సనాతన ధర్మం, సంపదసృష్టి అంటే

ఆలయ కట్టడాలను కూల్చడమేనా: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: అన్న దాన సత్రాలను,ఆశ్రమాలను కూల్చడమేనా సంపద సృష్టి,సనాతన ధర్మమా అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి చంద్రబాబును, పవన్ కళ్యాణ్ ను,బిజెపి నాయకులను సూటిగా ప్రశ్నించారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లా,బద్వేల్ నియోజక వర్గం, కాసి నాయన మండలం,జ్యోతి క్షేత్రం లో వున్న కాసిరెడ్డి నాయన గుడికి సంబంధించిన విశ్రాంతి గదులను,స్నానపు గదులను, గోశా లను,క్షౌర శాలను ఇటీవల అటవీ,పోలీస్,,-రెవిన్యూ శాఖల అధికారులు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరం అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అటవీ అనుమతులు తెప్పించి, కూల్చివేసిన కట్టడాలను పునర్ నిర్మించాలని, కట్టడాల కూల్చివేతలను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

కడపలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా శుభాకాంక్షలు తెలిపారు. 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, కడప మేయర్ కే.సురేష్బాబు, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా,మైదుకూరు నియోజకవర్గం రఘురామిరెడ్డి, రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ నరేన్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

పాఠశాలల విలీన పక్రియను నిలిపివేయండి

రాష్ట్రోపాధ్యాయ సంఘం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్రస్తుత ప్రభుత్వము రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలను కనుమరుగు చేసేందుకు తరగతుల విలీనాన్ని విరమించుకోకపోతే ఉద్యమాన్ని చేపడతామని పోరుమామిళ్ల మండల ఎస్టీయు నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు పుల్లయ్య,జయరామిరెడ్డి, బాషా మాట్లాడుతూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదం మరియు ఉపాధ్యాయుల సూచనలు తీసుకొని విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొని రావాలని, అలాకాకుండా సొంత నిర్ణయంతో పాఠశాలలను విలీన పక్రియచేస్తే, పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య దూరమవుతుందని, 50 మంది విద్యార్థులున్న ప్రతి పాథమిక పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాల గా మార్చు చేసి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలనీ, లేనిపక్షంలో మొండి గా వ్యవహరిస్తే ఉద్యమబాట పడతామనితెలియజశారు. ఈ కార్యక్రమంలో సోదర సంఘ నాయకులు చెన్నయ్య, నాయబ్ రసూల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావం జయప్రదం చేయండి

జనసేన నాయకులు రమణ, మాలె శివ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు రమణ, మాలె శివ పిలుపునిచ్చారు. బుధవారం ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హలో కడప.. చలో పిఠాపురం అనే నినాదంతో ఈ నెల 15న పిఠాపురంలో నిర్వహించే 12వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తరలిరావాలని పిలుపునిచ్చారు. వచ్చే ప్రతి ఒక్కరికి సౌకర్యాలన్నీ ఉచితంగా కల్పిస్తామని చెప్పారు. జనసేన బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పిఠాపురానికి తరలివచ్చే వారు జనసేన నాయకులను సంప్రదించాలని పేర్కొన్నారు. చలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం అని క్షయ వ్యాధి(టిబి) ఇంఛార్జి ఎం మురళి పిలుపునిచ్చారు.అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శైలజ ఆదేశాలమేరకు ఎంఎటిసి డాక్టర్ గురుమహేష్ అధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో క్షయ వ్యాధిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ దగ్గు,జ్వరం,ఆకలి మందగించడం,బరువు తగ్గడం,రక్తంతో కూడిన దగ్గు రావడం,రాత్రి పూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధికి దారి తీయవచ్చు తక్షణం దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గల్ల పరీక్ష చేయించుకోవాలని కోరారు.నిర్లక్ష్యం చేస్తే ప్రమాద కరమన్నారు.క్షయ వ్యాధికి విలువైన గల్ల పరీక్ష ఉచితంగా నిర్వహించి 6 నెలల పాటు ఉచితంగా మందులు ఇస్తామన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ టిబి విభాగం వైద్య సిబ్బంది ఎస్ ఆసియా,ఆర్ మల్లిఖార్జున,పరిమళ,వేరియా ఎఎన్ఎం కలుద,బాలికలు పాల్గొన్నారు.

విలీనంతో విద్యకు విఘాతమే

ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

విశాలాంధ్ర -కలసపాడు : జివో నెం.117 రద్దు సవరణల పేరుతో ప్రభుత్వ విద్యపై ప్రభుత్వం చేస్తున్న ప్రయోగాలు ప్రాథమిక విద్యకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు. బుధవారం ఇ.రామాపురం జడ్పీహెచ్ఎస్ నందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రమణారెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వం 117జివో పేరుతో ఒక కి.మీ పరిధిలో చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియను రద్దు చేసి, ఆయా తరగతులను వెనుకకు పంపించాలని ఉపాధ్యాయులు, సంఘాలు డిమాండ్ చేస్తుంటే, ప్రస్తుత ప్రభుత్వం పేరుకు మాత్రం ఐదు రకాల పాఠశాలలు అని చెబుతూ,కేవలం మూడు రకాల స్కూళ్లు మాత్రమే ఉండేలా కార్యాచరణ ప్రారంభించడాన్ని ఖండిస్తున్నామన్నారు. 7 కి.మీ దూరంలోని పాఠశాలల యందలి 3,4,5 తరగతులన్నింటినీ విలీనం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి పంచాయితీలో ఒక ఆదర్శ ప్రాథమికపాఠశాల ఏర్పాటు చేసి, తరగతికి ఒక ఉపాధ్యాయుడు, మౌళిక వసతులు కల్పించాలే తప్ప పక్క గ్రామాలలోని స్కూళ్లలో 3,4,5 తరగతులను లేకుండా చేస్తామనడం సమంజసంగా లేదన్నారు. ప్రతి కి.మీకు 5 తరగతులు ఉన్న ప్రాథమిక పాఠశాల ఉండాలన్న నిబంధనలు తుంగలో తొక్కడం తగదన్నారు. లేని పక్షంలో ఈ విలీన ప్రక్రియపై రాష్ట్రస్థాయిలో భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు, జిల్లా అదనపుప్రధాన కార్యదర్శి ఎస్వీ సత్యనారాయణ, మండలశాఖ అధ్యక్ష ప్రధాన ఆర్థిక కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి. ప్రసాద్, కె.బాలచెన్నయ్య, సీనియర్ నాయకులు కె.శ్రీనివాసులు, జిల్లాకమిటీ కన్వీనర్లు కె.వి.సత్యనా రాయణ, ఎన్.శివారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వినోద్ కుమార్, టి.వెంకటసుబ్బయ్య, మండల కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి, విన్సెంట్ రాజు, గురుప్రసాద్, రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, మునెయ్య, మస్తాన్ తదితులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసంబద్ధ విలీన ప్రక్రియకు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ విలీన ప్రక్రియకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిలర్ యాపరాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన డిఎ, ఏపీజీఎల్ఐ, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ,పీఆర్సి కమిటీ వేసి పీఆర్సీ ప్రకటించాలని ,ఎస్.ఎం.సి తీర్మానం మేరకే విలీన ప్రక్రియ చేపట్టాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడం జరుగుతుందిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవల శ్రీనివాసులు,ఎస్టియు ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ ఎస్టియు నాయకులు పి విజయుడు, నరసింహ రాజు, సునీల్ కుమార్, ఆనందరావు, సురేంద్రనాయక్, సుమలత, మాధవి లత, లక్ష్మీదేవి రమాదేవి పాల్గొన్నారు.

సర్పంచ్ నిధులు స్వాహా - విచారణ పూర్తి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని చిన్న గొల్లపల్లె గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై చిన్నగొల్లపల్లె సచివాలయం నందు డి యల్ డి ఓ విచారించగా అప్పయ్యగారిపల్లె 174420/- సరెడ్డిగారిపల్లె 173695/- సీసీ రోడ్ల నిధుల గురించి సర్పంచ్ రామా జయచంద్ర ను వివరణ కోరగా నిధులు కాజేసిన మాట వాస్తవమే, రోడ్లు వేయనిది కూడా వాస్తవమే రికవరీ కట్టడానికి సిద్దంగా ఉన్నానని సర్పంచ్ తెలియజేశారు.ఏఈ ప్రభాకర్ రాజుకి నోటీసులు ఇచ్చిన కూడా విచారణకు హాజరు కాకపోవడం పై అవినీతి పట్ల ఆయనకు ఉన్న శ్రద్ద ఏ పాటిదో అర్థం చేసుకోవాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిచెర్ల శివ శంకరయ్య, బీసీ సాధికార సమితి రాజంపేట పార్లమెంట్ కమిటీ మెంబెర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు తెలియజేశారు. ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి అనంతరం డి యల్ పి ఓ అప్పయ్యగారిపల్లెలో సర్రెడ్డిగారిపల్లెలో సీసీ రోడ్లను పరిశీలించి ప్రజలను వివరణ కోరగా 2018-19 లో %చీ=+ూ% లో వేసిన రోడ్లని తెలియజేశారు. సర్పంచ్ రామా జయచంద్ర,ఏ ఈ ప్రభాకర్ రాజు 2022 లో 2024లో పంచాయతీ నిధులు ప్రక్కదోవ పట్టించి నిధులు కాజేసి తెలివిగా వ్యవహరిస్తున్నారని తిన్న రూపాయి రికవరీ చేసే వరకు వదిలే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఈవోపీఆర్డీ సురేష్ బాబు,సెక్రటరీ రాంమోహన్,ఖదీర్ బాషా, సచివాలయ అధికారులు,గ్రామానికి సంబంధించిన పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు..

విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర-కడప క్రైం : కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం కడప నగరం లోని నిర్మల నర్సింగ్ స్కూల్ విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సి.ఐ ఈదురు బాషా విద్యార్థినులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతా యుతం గా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు. కార్యక్రమం లో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారా తయారు చేస్తే చర్యలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అక్రమంగా నాటు సారా తయారు చేసిన, విక్రయించినా 5 లక్షల రూపాయలు జరిమానా తో పాటు 8 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ఎక్సైజ్ శాఖ సిఐ టికె తులసి పేర్కొన్నారు.జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బుధవారం ఓబులవారిపల్లి మండలంలోని వైకోట గ్రామంలో నాటుసారా నిర్మూలనపై జరిగిన అవగాహన కార్యక్రమంలో సిఐ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటుసారా నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించి నాటుసారాను సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నాటు సారా జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. విషపూరిత రసాయనాలతో తయారు చేసిన నాటుసారా సేవించడం వలన శరీరంలోని అవయవాలన్ని పూర్తిగా దెబ్బతిని ప్రాణానికే ముప్పు వస్తుందన్నారు.అతనిపై ఆధార పడిన కుటుంబ సభ్యులు అనాథలు అవుతారన్నారు. నాటుసారా నిర్మూలనకు సహకరిస్తామని స్థానికులచే ఎక్సైజ్ శాఖ సిఐ టికె తులసి, ఎస్ఐ వరుణ్, ఓబులవారిపల్లి పోలీస్ ఎస్ఐ మహేష్ నాయుడు వైకోట ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.

ఉత్తమ ఫలితాలు సాధించినపుడే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాటు చదివి ఈనెల 17 నుంచి జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తే ప్రభుత్వ చదువులు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం జానపద సినిమా పాటలకు విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మనీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత భవితను దెబ్బతీసింది జగనే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడిపోయి అధికారం కోల్పోయి మతిభ్రమించిన జగన్ రెడ్డి యువత విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా ఫీజు పోరు, యువత పోరుతో దొంగాట ఆడడం తగదని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిఎం ఓబులేష్ యాదవ్ తెలిపారు.బుధవారం కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ శాతం పెంచి, విద్యార్థులకు ఫీజు బకాయిలు పెట్టి ఇప్పుడు యువత పోరు ఫీజు పోరు అని డ్రామాలాడుతు రోడ్డెక్కడం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని 800 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించామన్నారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 13,347 టీచర్ పోస్టులు భర్తీ చేయబోతున్నామని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులతో ధర్నాలు చేపించడం, యువత జీవితాలతో ఆడుకోవడం వైసీపీకి మంచి పద్ధతి కాదన్నారు. యువత ఇక జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని హితవు పలికారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు అక్షయ్ కుమార్ రెడ్డి ఫరీద్ ఆసిఫ్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి:సిపిఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : దిన్నేపాడు గ్రామ పరిధిలోని డి వడ్డేపల్లిలోని అర్హులైన పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్రలు అన్నారు. బుధవారం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రజల జీవితాలు మారడం లేదని ఇందుకు నిదర్శనం అనేక దఫాలుగా నివాస స్థలాలు కావాలని అర్జీలు పెట్టుకున్నప్పటికీ ఏ ఒక్క అధికారి గానీ ప్రజా ప్రతినిధులు గాని స్పందించలేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం స్పందించి అర్హులైన పేదలందరికీ గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు అలాగే నివాసాలు నిర్మించుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు ప్రమీల, స్వర్ణ పాల్గొన్నారు.

కందులు కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలంటే

సీఎం యాప్ లో నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - రామాపురం : కంది పంట పండించి న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలంటే కంది పంట ఈ క్రాప్ చేయించుకున్న రైతులు రైతు సేవ కేంద్రంలో తప్పనిసరిగా సీఎం యాప్ నందు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తూ కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి మార్కెట్ యార్డ్ లోని కందులు కొనుగోలు కేంద్రంలో కందులు క్వింటాలు ధర 7,550 కనీసం మద్దతు ధర ఇస్తారని రైతులకు తెలియజేశారు. ఇకపై పీఎం కిసాన్ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయించుకోవాలి అన్నారు. వేరుశనగలో జిప్సం వాడకం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాలు పంటల బీమా వల్ల ప్రయోజనాలు వివరించారు.

ఛలో విజయవాడ "మహాధర్నా" జయప్రదం చేయండి:ఏఐటియూసి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో అత్యంత తక్కువ వేతనంతో ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని మార్చి 19 చలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని తెలియజేసి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక హెచ్చిమిన్ భవన్ యందు చలో విజయవాడ సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 86,500 మంది పేద, మధ్యతరగతి అట్టడుగు వర్గాలకు చెందిన మహిళా కార్మికులు గత 22 సం.లుగా పనిచేస్తున్నారనీ రాష్ట్రంలోనే అత్యంత తక్కువ వేతనంతో నెల రోజుల పాటు రోజుకు 8 గంటలు పనిచేస్తే గౌరవ వేతనం పేరుతో నామమాత్రముగా 3 వేలు మాత్రమే అందుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంగా పేరు మార్చిందనీ అయితే ప్రస్తుతం పెరిగిన నిత్యజీవితావసర వస్తువుల ధరలు, వైద్యం, విద్య అన్ని ధరల పెరుగుదల వల్ల కుటుంబం గడవడం అసాధ్యమవుతుందనీ పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కనీసం నెలకు 10 వేలు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి వేతనాల పెంపుదల చేయాలని ఏఐటీయుసి అనేకమార్లు విన్నవించడం జరిగిందన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30 రూపాయలు మేస్ చార్జీలు పెంచి క్రమం తప్పకుండా నెల నెల బిల్లులు వేతనాలు అందేటట్లు సామాజిక భద్రతా చట్టంలో భాగంగా బిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి .బాదుల్లా, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ చాంద్ బాషా, జిల్లా అధ్యక్షురాలు బి కామాక్షమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మేరీ, కోశాధికారి ఎం పార్వతి పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో పశుగణన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - రామాపురం : నిర్ణీత సమయంలో పశుగణన పూర్తి చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్లై అన్నారు. మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో బుధవారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కగా పశు గణనను నిర్ణీత సమయంలో పూర్తిచేసి జిల్లా ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం నల్లగుట్టపల్లి పంచాయతి బి రాచపల్లిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఉపసంచారకులు మాలకొండయ్య లక్కిరెడ్డిపల్లి సహాయ సంచాలకులు సురేంద్రనాథ్ బెనర్జీ మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ట్యాంకర్ ఢీకొని ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి మండలం ఒడివీడు సమీపంలో ఆటో నీళ్ల ట్యాంకర్ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్థానిక నాయకులకు సూచించారు. శిబ్యాల గ్రామం తురకపల్లెకు చెందిన ఐదు మంది కూలీలు బుధవారం ఉదయం 8 గంటల సమీపంలో టమోటా పండ్లు కోయుటకు ఆటోలో వెళుతుండగా సూలివీడు నుండి ఆటో నీళ్ల ట్యాంకర్ ఢీకొని ప్రమాదం జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రమాద సంఘటనను తెలుసుకొని గాయపడిన వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్యం అందించాలని స్థానిక నాయకులకు తెలిపారు. ప్రమాదం జరిగిన క్షణాల్లోనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఫీజు రీయంబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలును వెంటనే చెల్లించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఆయన కోరారు. మెగా డిఎస్సిని వెంటనే నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రంలో 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉన్నందున పోలీసులవారి నిబంధనలమేరకు శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నిరుద్యోగ యువతకు 10 నెలలకు బాకీ పడ్డ రూ 30 వేల నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చే వరకు కూటమి ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటామని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : అన్ని మండలాల్లో నూతనంగా మండల అధ్యక్షులను నియమించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ పిసిసి అధికార ప్రతినిధి పూల భాస్కర్ పేర్కొన్నారు బుధవారం ఆయన విలేకరులతో ఒంటిమిట్టలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్రమశిక్షణ కలిగినటువంటి నాయకులను బలోపేతం చేసే విధంగా ఒంటిమిట్టకు రావడం జరిగింది. గతంలో పనిచేసినటువంటి ఎవరైనా నిబద్ధతగా పార్టీకి పనిచేస్తే వాళ్ల కు సముచిత స్థానం ఇస్తాం అలా కాకుండా లేని పదవులు ఉన్నట్టు ప్రెస్ మీట్ లు పెట్టి మాకు ఆ పదవులు ఉన్నాయి. మనోహర్ అనేటువంటి వ్యక్తి పార్టీకి ఎలాంటి సంబంధం కలిగినటువంటి వ్యక్తి కాదు కాంగ్రెస్ కార్యకర్తలుగా చెప్పుకుంటే పర్వాలేదు కానీ లేని పదవులు ఉన్నట్టు చెప్పితే సహించేది లేదన్నారు.

శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్లో ఆరోగ్య శ్రీ వైద్యసేవలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గాంధీ రోడ్డులో గల శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ నందు ఆరోగ్య శ్రీ మరియు ఈహెచ్ఎస్ వైద్య సేవలతో పాటు పలు రకాల వ్యాధులకు సేవలు అందిస్తున్నట్లు శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ సీఈఓ శరత్ బాబు, ఆర్థోపెడిక్ డాక్టర్ హరీష్ బాబు, జనరల్ సర్జన్ నాగశేఖర్‌లు పేర్కొన్నారు. స్థానిక హాస్పిటల్ ఆధ్వర్యంలో పత్రికల వారితో మాట్లాడుతూ హాస్పిటల్ నందు గుండె సంబంధిత సమస్యలకు, ఎముకలకు సంబంధించిన సమస్యలకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఓపి ఉచితంగా చూసి అవసరమైన వారికి సర్జరీలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రొద్దుటూరులో మొట్టమొదటి సారిగా కార్డియాలజీ, కార్డియోథోరాసిక్ సర్జరి, న్యూరో సర్జరి, న్యూరాలజీ, జనరల్ సర్జరి, ఆర్థోపెడిక్, పాలీట్రామా గైనకాలజీ, పిడియాట్రిక్స్, క్రిటికల్ కేర్ సంబంధిత సమస్యలన్నిటికి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఈ ఒక్క హాస్పిటల్‌లో అన్ని ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రొద్దుటూరు చుట్టుప్రక్కల ఉన్న జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల, ముద్దనూరు, దువ్వూరు లాంటి అన్ని మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య శ్రీ కార్డు లేని వారి కోసం ప్రత్యేకమైన కార్డియాక్ హెల్త్ ప్యాకేజీ మరియు డయాబెటిక్ హెల్త్ ప్యాకేజీని ప్రారంభించారు.ఇలాంటి ప్యాకేజీలను మనం ఆరోగ్యంగా ఉన్నా కూడ సంవత్సరంకు ఒకసారి అయినా హెల్త్ చెకప్స్ చేయించుకోవడం వలన ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండవచ్చని జనరల్ మెడిసిన్ డాక్టర్ మరియు అసిస్ట్ జనరల్ మేనేజర్ నరసింహారావు తెలిపారు.

14న అభిషేకాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అగస్త్యేశ్వరాలయంలో 14వ తేదిన శుక్రవారం నాడు పౌర్ణిమ సందర్భంగా స్వామి వారికి, అమ్మవారికి విశేష పూజలతో అభిషేకములు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి ప్రీతికరంగా గోపూజతో ప్రారంభమై గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉపదేవత చండి మహా హోమములు జరుగుతుందని, కావున ఆసక్తి ఉన్న భక్తులందరూ కూడ ఈ హోమములు చేయించుకోవాలని కోరారు. ఈ హోమములు చేయించుకోవాలని అనుకున్న వారు ముందుగా ఆలయ కార్యాలయం నందు టికెట్ కట్టి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుక బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి సారథ్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇదే రోజు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కూడా జన్మదినం కావడంతో పార్టీ శ్రేణులు భారీ కేక్‌ను తెప్పించి సుధీర్‌రెడ్డితో కట్ చేయించారు. అంతకుముందు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మన కర్తవ్యం వేడుకలు ఉత్సవాలు కాదని ప్రజా సమస్యలపై పోరాటాలకు పునరంకితం కావాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిలుద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, మండల పార్టీ బాధ్యులు తమ్మిశెట్టి బాలయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు జయరామ కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయంలో తలనీలాలు వేలంపాట

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయం నందు బహిరంగంగా తల వెంట్రుకలు టెండర్ బాక్స్ ద్వారా బహిరంగంగా భక్తుల మధ్య వేలంపాటలను ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు సమర్పించుకున్న తల వెంట్రుకల వేలం పాటలను గతంలో 81,20,000 రూపాయలను వేలం పాటలు నిర్వహించగా భక్తులు సమర్పించుకున్న తల వెంట్రుకలు వేలంపాటలను ఆలయ ప్రాంగణంలో బహిరంగంగా నిర్వహించారు. అయితే గతం కన్నా ఎనిమిది లక్షల రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చినట్లుగా ఆయన తెలిపారు. అయితే తాత్కాలికంగా పుస్తకాలు విక్రయించేందుకు వాయిదా వేయడం జరిగిందని సరైన వేలంపాట రాకపోవడంతోనే వాయిదా వేశామన్నారు. త్వరలో వేలంపాటను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, వేలం పాటకులు, భక్తులు, దివంగత మఠాధిపతులు కుమారులు, పోలీసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం సుస్థిరం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పద్ధతి లో పిఎండిఎస్ వేయుటకు విత్తన గుళికలు తయారు చేసి రైతులకు వివరించడం జరిగిందన్నారు.ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ వస్తుంది భూమి సారవంతం అవుతుంది అని అన్నారు. రుతుపవనాలు రాకముందు పొడి నేలలో 20 నుండి 30 రకాల విత్తనాలు విత్తడం వలన తక్కువ వర్షపాతం వచ్చిన మొలకలు వచ్చి, ఎండకు వానకు భూమిని కప్పి భూమిలో సూక్ష్మజీవులను కాపాడును అని తెలిపారు. రైతుల కు వ్యవసాయ యాంత్రికరణ పథకం గురించి వివరించడం జరిగినది అని అన్నారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చాని, ఘన ద్రవ జీవామృతం వాడి భూమిలో నిద్రస్థలో ఉన్న సూక్ష్మజీవులు ఉత్తేజంగా తయారయ్యి మొక్కకు ఆహారం అందించును అని తెలిపారు. కనుక ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ లు రాణి, వినోదు, ఐ.సి.ఆర్.పి సావిత్రి, విజయమ్మ, విజయ్,ప్రతాప్ మరియు రైతులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకొనే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లా లని టిడిపి నేత ఎద్దుల శేషారెడ్డి కోరారు. బుధవారం వేంపల్లెకు విచ్చేసిన టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డికి టిడిపి నేత ఎద్దుల శేషారెడ్డి వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడ ధిక్కరణ చేసి వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ ఇతరులకు లీలావతికి చెందిన భూమిని రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. బొమ్మేపల్లి లీలావతికి కుదుముల నారాయణ రెడ్డి అనే రూ 4 లక్షల డబ్బులు ఇవ్వడంతో ఆ డబ్బులను తిరిగి ఇవ్వక పోవడంతో ఆయన కోర్టును ఆశ్రయించ డం జరిగిందని చెప్పారు. దీంతో నారాయణ రెడ్డికి డబ్బులు ఇచ్చే వరకు లీలావతికి చెందిన భూములను ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయరాదని కోర్టు ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు.

నీటిఎద్దడి లేకుండా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం :బిటెక్ రవి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె మండల వ్యాప్తంగా వేసవి కాలంలో ఆయా గ్రామాల్లో ఉన్న నీటి ఎద్దడి నివారించేందుకు పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె గ్రామ పంచాయతీకి కార్యదర్శిగా ఉన్న సుబ్బారెడ్డిని కొన్ని సాంకేతిక కారణాల వలన సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పారు. వీటీ విషయంపై కూడ జిల్లా కలెక్టర్ తో బిటెక్ మాట్లాడడం జరిగిందని చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలోనే వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీ కావడం పట్ల ఇఓ అవసరమని దానికి తోడు వేసవిలో నీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇఓను త్వరితగతిన నియమించేందుకు చర్యలు తీసుకొంటామని చెప్పారు. గత వైసిపి పాలనలో సమీపంలోని పాపాఘ్ని నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేయడంతో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో ఆయా ప్రాంతాల్లో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని చెప్పారు. నీటి ఎద్దడి వచ్చే ప్రాంతాలను కూడ గుర్తించడం జరిగిందని చెప్పారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న నీటి బోర్లలో నీటి శాతం తగ్గి పోవడం జరిగిందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న బోర్లు కూడ అన్యాక్రాంతం అయినట్లు ఆయా ప్రాంతాల ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని వాటిపై కూడ బిటెక్ ద్వారా కలెక్టర్, డిపిఓ దృష్టికి తీసుకెళ్లాడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరం చేసేందుకు మూడు రోజుల్లోగా పంచాయతీ కార్యదర్శిని నిర్మించేందుకు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. పారిశుధ్యంపై కూడ ప్రత్యేక దృష్టి పెట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది చెప్పారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త ఇఓ వచ్చిన తర్వాత వేంపల్లె గ్రామంలో ప్లాస్టిక్ కవర్లను నియంత్రించేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డితో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

యువత పోరుకు తరలిన వైసిపి సైన్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు.కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు.పార్టీ కార్యాలయం నుంచి టోల్ గేట్ వరకు ర్యాలీగా వెళ్లి వైయస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులను, నిరుద్యోగులను వంచిస్తున్న కూటమి సర్కార్ పై వైసిపి చేపట్టిన యువత పోరుకు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వైసిపి సైన్యం తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు మా పోరాటాలను కొనసాగిస్తాం అక్రమ కేసులకు బయపడం అని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి,జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ముద్దలూరు సుబ్బ రామరాజు, కొండూరు సుదర్శన్ రాజు,నందా బాల,డివి రమణ, దామర్ల శిద్దయ్య,సింగమాల వినోద్ కన్నా,కుంబా రమణ,కొరముట్ల బాబు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పూర్వపువిద్యార్థుల సేవాతత్పరత అమూల్యం

విశాలాంధ్ర-లింగాల: పూర్వపు విద్యార్థుల సేవాతత్పరత అమూల్యమైనదని ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ కొనియాడారు. లింగాల మండలకేంద్రంలోని ఎగువ లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో 1997 –98 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు కొన్నిరోజుల క్రిందట పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసి, అకాల మరణం చెందిన తమ స్నేహితుడు గురుప్రసాద్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడమే గాక, పాఠశాలకు వాటర్ కూలర్‌ను సమకూర్చుతామని గతంలో ఇచ్చిన హామీమేరకు బుధవారం తోటివిద్యార్థుల సహకారంతో పాఠశాలకు వాటర్ కూలర్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారి సేవాతత్పరతను పలువురు అభినందించారు. కార్యక్రమంలో దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, పాఠశాల సిబ్బంది బాబయ్య, షరీఫ్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం వేముల మండలం ఎమ్ తుమ్మలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం విద్యాసామాగ్రి పంపిణీ చేశారు .యురేనియం ప్రాజెక్టు ఎస్ ఎం ఎస్ యాజమాన్యం తరుపున విద్యార్థులకు కుర్చీలు, పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్ లు, పెన్సిల్ బాక్స్‌లు, కంపాస్ బాక్స్‌లు, స్కేల్‌లు , మ్యాపులు , సైన్స్ చార్ట్ లు మొదలగు వాటిని స్కూల్ హెడ్ మాస్టర్ రామాంజులరెడ్డి, టీచర్ చంద్ర శేఖర్ రెడ్డిల సమక్షంలో ఎస్ ఎం ఎస్ కంపెనీ సీఈవో ఖలీల్ సౌదాగర్ అందజేశారు. మబ్బుచింతలపల్లె ఎంపీపీ స్కూల్ లో యురేనియం ప్రాజెక్ట్ లోని దీనికి సంబంధించి హెడ్ మాస్టర్ వారి స్కూల్ తరపున బడిపిల్లల తరపున కంపెనీ ఖలీల్ సౌదాగర్, డిజిఎమ్ సురేష్ బాబులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు క్రమం తప్పకుండ బడికి రావాలని, శ్రద్ధగా చదువుకొని మంచి విద్యార్థులుగా ఎదగాలన్నారు. ఈ స్కూల్ లోని పిల్లలకు చదువు చెప్పడానికి ప్రత్యేకముగా సుజాత (ఎమ్ సిఏ)ను నియమించినట్లు ఆయన వెల్లడించారు.

పోరుబాటకు తరలిన మఠం వైసీపీ నేతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత పోరుబాట కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడపకు భారీగా తరలి వెళ్లారు. బ్రహ్మంగారిమఠం మండలం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి హాజరై జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరై కలెక్టర్ కార్యాలయం వద్ద యువత పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ ప్రాంతాల నుండి కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మంగారిమఠం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, పాల్గొన్నారు.

అన్నదాన సత్రం పునర్నిర్మాణంపై హర్షం

విశాలాంధ్ర - ఖాజీపేట : కాశిరెడ్డి నాయన భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, అధికారులు చేసిన పొరపాట్లను కూడా సరిదిద్దుతూ బద్వేలు నియోజక వర్గంలోని కాశీనాయన మండలం జ్యోతి కేత్రంలోని అవధూత శ్రీ కాశిరెడ్డినాయన క్షేత్రంలో అటవీశాఖ అధికారులు కూల్చివేసిన అన్నదాన సత్రాన్ని తన సొంతనిధులతో పునర్నిర్మిస్తామని రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ప్రకటించడంపై ఖాజీపేట మండలం సన్నపల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమల త్రివిక్రమరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. టైగర్ జోన్ నిబంధనల కారణాలతో పాటు మరే ఇతర కారణాలతో అయిన అన్నదాన సత్రాన్ని కూల్చివేయకుండా ఉండాల్సి ఉందని ఆయన అభిప్రాయ పడటం చూస్తే హిందూ భక్తుల మనోభావాలకు, నమ్మకానికి తెలుగుదేశం పార్టీ ఇచ్చే గౌరవం ఏ పాటిదో ప్రజలకు అర్థమై పోతుందన్నారు.

ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - ముద్దనూరు : స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ రెడ్డి,తిరుమల రెడ్డి,యూత్ అధ్యక్షుడు సిద్దు,ఆకుల రవికుమార్, రఘురామి రెడ్డి లతో కలిసి ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం దివంగత మాజీ ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. (.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచేందుకు,పార్టీని బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్,కాశీ, నవీన్,మల్లేశ్వర రెడ్డి,రమేష్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,వెంకట్ ఆర్ట్స్,కార్యకర్తలు పాల్గొన్నారు.

పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి:తులసిరెడ్డి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: కష్టాలలో వున్న పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి మనోహర్ బాబు,కాంగ్రెస్ నాయకులు ఒంటిమిట్టలో పసుపు రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పసుపు పంట పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.ఎకరాకు దాదాపు రు 2 లక్షల ఖర్చు అయింది. దిగుబడి ఎకరాకు దాదాపు 20 క్వింటాళ్ల వచ్చింది.క్వింటాల్ ధర 7 వేల రూపాయలు వుంది.దీనివలన ఎకరాకు రూ 50 వేలు రైతు నష్టపోతున్నాడు.గత సంవత్సరం క్వింటాలుకు రు 15 వేలు వచ్చింది.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాలు రు 12 వేలు చొప్పున కొని రైతులను ఆదుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.అంతకు ముందు తులసి రెడ్డి శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం కళ్యాణ మండపం లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీరామ నవమి సందర్భంగా జరిగే కళ్యాణ ఉత్సవం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని టిటిడి చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.అనంతరం దేవాలయం లో శ్రీ సీతా రామ లక్ష్మణులను తులసి రెడ్డి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి మనోహర్ బాబు, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,సురేంద్ర,శ్రీనివాసులు,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, అయిచర్ రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జమ్మలమడుగు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు పట్టణంలోని పొద్దుటూరు రోడ్డు నందు గల గాయత్రి వృద్ధాశ్రమం మరియు నాగలకట్ట లోని స్వాతి సోషల్ వెల్ఫేర్ సొసైటీ నందు వృద్ధులకు మరియు నిరాశ్రయులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూదేకుల పెద్ద కులాయప్ప ఆధ్వర్యంలో భోజనం వసతి మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దూదేకుల పెద్ద కులాయప్ప మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, తనదైన ముద్ర వేసుకున్న మాజీ డాక్టర్ సుధీర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల అబ్దుల్ ఖాదర్, సుధాకర్, అన్సర్, గిరి, సుభహాన్, నాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విలీన ప్రక్రియలో అసంబద్ధమైన విధానాలు విడనాడాలి:ఎస్టీయూ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వం పాఠశాలల పునర్విభజన ప్రక్రియలో భాగంగా 3,4,5 తరగతుల విలీన ప్రక్రియను అసంబద్ధమైన పద్ధతిలో చేపట్టడాన్ని విడనాడాలని ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష సంగమేశ్వర్ రెడ్డి కోరారు. గురువారం నాడు చింతకొమ్మదిన్నె మండలంలో చింతకొమ్మదిన్నె, అంగడి వీధి క్లస్టర్ స్కూల్ సమావేశాల సందర్భంగా కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కలిసి విద్యాశాఖ పాఠశాలల పునర్విభజన ప్రక్రియతో చేపట్టిన మూడు నాలుగు ఐదు తరగతుల విలీన ప్రక్రియలో ఎస్ఎంసి తీర్మానాలను పరిగణలోకి తీసుకోకపోవడం కొన్ని మండలాల్లో విద్యాశాఖ అధికారులు అత్యుత్సాహం చూపడం ఉపాధ్యాయులను బెదిరించడం భయపెట్టడం జరుగుతుందని అన్నారు. బలవంతంగానైనా సరే విలీన ప్రక్రియకు ఆమోదం తెలపాలని ఒత్తిడి తెస్తున్నట్లు సంఘాలుగా మాకు ఫిర్యాదులు అందుతున్నాయని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఇలాంటి విధానాలను మానుకోకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలలో మరియు మండలాల్లో అధికారులు పునర్విభజన ప్రక్రియలోని మార్గదర్శకాలు అనుగుణంగానే ముందుకు వెళ్లాలని 117 జీవో రద్దు చేయమంటే ఇప్పుడు ప్రాథమిక పాఠశాల వ్యవస్థను రద్దు చేసే విధానం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. విలీన ప్రక్రియను ఆపకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వారి సందర్భంగా స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవరెడ్డి చింతకొమ్మదిన్నె మండల ఎస్టియు నాయకులు ఓబులేసు, రమేష్ మరియు. పిఆర్టియు నాయకుడు గుజ్జల తిరుపాల్ యుటిఎఫ్ నాయకుడు చంద్రశేఖర్ వందలాది మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రావులపల్లి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని రావులపల్లె గ్రామపంచాయతీకి సంబంధించి లక్షలాది రూపాయల నిధుల దుర్వినియోగం చేశారన్నా అభియోగాలకు స్పందించి ప్రభుత్వం అధికారులు జారీ చేసిన షోకాజ్ నోటీసులకు రావులపల్లె సర్పంచ్ పగిడేల శివరామిరెడ్డి నుంచి సంతృప్తికర సమాధానం రాకపోవడంతో జిల్లా పంచాయతీ ఉన్నతాధికారులు రావులపల్లె సర్పంచ్ శివరామిరెడ్డి చెక్ పవర్ రద్దు చేశారు. రావులపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా పంచాయతీ కార్యాలయం నుంచి సమాచారం వచ్చినట్లు రావులపల్లి ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ఒక ప్రకటనలో పత్రికా విలేకరులకు వెల్లడించారు.

నేడు గంధ మహోత్సవం

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ సమీపంలో వెలసిన శ్రీ సద్గురు సాయి దర్బార్ నగర్ లో వెలసిన శ్రీ సద్గురు హజరత్ దర్బార్ అలీషా వలి. శ్రీ రహమతుల్లా అలై బాబా శ్రీ జలీల్ మస్తాన్ వల్లి బాబా గార్ల ఉరుసు ఉత్సవాలు నేటి నుంచి శనివారం వరకు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఈనెల 13న గంధము 14న ఉరుసు ఉత్సవాలలో భాగంగారాత్రికి రాత్రికి జెండా మెరవని ఖావ్వాలి ఉంటుంది. 15న తీర్థప్రసాదాలతో ముగిస్తాయి. ఉత్సవాలను హిందూ ముస్లింలు కలసి ఉరుసు ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ప్రజలకు మహిళలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా తాగునీరు. పారిశుధ్యం. విద్యుత్ దీపాలు.ఎలాంటివి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మీ ఊరుసు ఉత్సవాలకు లక్కిరెడ్డి పల్లి సీఐ కొండారెడ్డి రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి లు ఉరుసులో ఎలాంటి అసంఘటనలు జరగకుండా గట్టి ఏర్పాటు చేశారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి 2002-2003 పూర్వ విద్యార్థులు నగదు వితరణ చేశారు. పాఠశాల ప్రహారీగోడలకు రంగులు, దేశ నాయకుల చిత్రపటాలను ఏర్పాటు చేసేందుకు వీలుగా రూ.50వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు గత స్మృతులను స్ఫురణకు తెచ్చుకున్నారు. ఇక్కడ పాఠశాల విద్యను అభ్యసించిన తమరిలో చాలా మంది అనేక రంగాల్లో స్థిరపడ్డామని బడి రుణం తీర్చుకోదలచి తమవంతు సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదే బ్యాచ్‌లోని పూర్వపు విద్యార్థి హనుమాన్‌రెడ్డి వ్యక్తిగతంగా పాఠశాలకు 20 బస్తాలు సిమెంటును అందించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి అభినందించగా కార్యక్రమంలో గురుభాస్కర్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డితో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ పిలుపు మేరకు యువత పోరు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు (ఫీజు రియంబర్స్మెంట్) కడప పార్టీ కార్యాలయం నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైయస్ఆర్ సీపీ నాయకులు వేలాదిగా తరలి వెళ్లి కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున నాదాలు చేసి కలెక్టర్ కి ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అమ్జాద్బాషా, మాజీ ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ రెడ్డి లు డిఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పది నెలల్లో నే నిలిచిన కూటం ప్రభుత్వం వ్యతిరేకతకి సాధ్యంగా నిలిచిన యువత పోరు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం మోసాలపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంచి భవిష్యత్తుని ఇచ్చారన్నారు. జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చిన మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరం చేయాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆధీనంలోనే మెడికల్ కాలేజీలు నిర్వహణ ఉండాలి. ఈ కార్యక్రమంలో మేయర్ సురేష్ బాబు, బద్వేల్ ఎమ్మెల్యే సుధా, ఎమ్మెల్సీలు డిసి గోవింద్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రఘురాం రెడ్డి, రెడ్డి,సుధీర్ రెడ్డి, కమలాపురం ఇన్చార్జ్ నరైన్ రామాంజనేయరెడ్డి, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, జిల్లా విద్యార్థి విభాగమ అధ్యక్షుడు గురుసాయి దత్త, నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు శివారెడ్డి, వైయస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా స్టూడెంట్ యూనియన్, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

18న మార్కెట్ గేటు వేలం



విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్కెట్, బస్టాండు, జంతువధశాల, మార్కెట్ రూములు (7) గుత్త హక్కుకు సంబందించి 18వ తేదీ మంగళవారం వేలం పాట నిర్వహించనున్నట్లు నగర పంచాయతీ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. బుధవారం జరిగిన బహిరంగవేలంలో ఏ ఒక్కరు పాల్గొనకపోవడంతో 18న నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

కడప రేణిగుంట జాతీయ రహదారి పనులు పూర్తి చేయండి

విశాలాంధ్ర-నందలూరు : న్యూ ఢిల్లీ రాజ్యసభలో కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ వర్యులు నితిన్ జైరామ్ గడ్కరీ ని (యం.పి) రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ రెడ్డి కడప - రేణిగుంట జాతీయ రహదారి ఎన్ హెచ్ 716 మంజూరు అయి రెండు సంవత్సరాల అయినా ఇంకా పనులు ప్రారంభించలేదు. ఆ పనులను మొదలు పెట్టాలని కోరారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ కడప -రేణిగుంట జాతీయ రహదారి స్టేజ్-1 ఫారెస్ట్ క్లియరెన్స్ లభించింది అని, అటవీ (ఫారెస్ట్) నుంచి అనుమతులు వచ్చాయి అని తెలిపారు. కానీ వన్యప్రాణులు/ఎకోసెన్సిటివ్ జోన్ (ఈఎస్‌జెడ్) అభివృద్ధికి అనుమతి అవసరం. ఇంకా అనుమతులు రాలేదు వచ్చిన వెంటనే, ఈ ప్రాజెక్టును రెండు ప్యాకేజీలు, రాయితీ ఒప్పందాలలో అమలు చేయాలని ప్రతిపాదించబడింది అని అన్నారు. రెండు ప్యాకేజీలు అంటే కడప- చిన్న ఓరంపాడు, చిన్న ఓరంపాడు-రేణిగుంట సెక్షన్ నాలుగు లైన్లు ఎన్.హెచ్ -716 ఈ ఏడాది జనవరి నెల 28వ తేదీ న రాయితీదారులతో సంతకం చేయబడిందని తెలియజేశారు. వన్యప్రాణులు/ ఈ ఎస్ జెడ్ క్లియరెన్స్ అందిన తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుంది అని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ వర్యులు తెలియజేశారు.

ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం- పర్యావరణాన్ని కాపాడుకుందాం: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని మున్సిపల్ కమిషనరు రాముడు పిలుపు నిచ్చారు. స్థానిక సెయింటాన్స్ పాఠశాలలో బుధవారం సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వల్ల రాబోవు ప్రమాదం గురించి పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్‌యూజ్ వినియోగం వల్ల అనేక దుష్పరిమాణాలు చోటు చేసుకుంటా యన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయడంలో విద్యార్థులే కీలక పాత్ర వహించాలన్నారు. దేశ భవిష్యత్ కూడా విద్యార్థుల మీదే ఆధారపడి ఉందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలన్నారు. అవి వృక్షాలుగా అవతరిస్తే బహుళ ప్రయోజనాలు సిద్దిస్తాయని రాముడు వెల్లడించారు. ఈ క్రమంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు విద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్లడ్ బ్యాంకులు ఆకస్మిక తనిఖీ

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర-కడప : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు మరియు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీ.బి. విభాగ అధికారి డాక్టర్ రవి బాబు గారు సంయుక్తంగా కడప నగరములో ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ , బ్రుహద బ్లడ్ సెంటర్ , మరియు భోగా పార్వతమ్మ బ్లడ్ సెంటర్ లు ఈ రోజు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా అక్కడున్నటువంటి రిజిస్టర్స్ అన్ని పరిశీలించారు మరియు వారు పేషంట్ నుండి ఎంత పేమెంట్ తీసుకుంటున్నారు అనే విషయాలను, పేషెంట్ రిక్విజేషన్ ఫామ్ ఉచితంగా తీసుకున్నా వారికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకోన్నారు. దీనిలో భాగంగా పేషంట్ పేమెంట్ రిసిప్ట్, ఇష్యూ రిజిస్టర్స్ సక్రమంగా ఉన్నాయని తెలిపారు. బ్లడ్ బ్యాంకులో ఉన్న పేషెంట్ రిక్విజేషన్ ఫామ్, బ్లడ్ స్టాక్ రిజిస్టర్, డోనర్ రికార్డ్, క్యాంప్ రిజిస్టర్స్, క్రాస్ మ్యాచింగ్, డిస్కార్డ్ రిజిస్టర్, బ్లడ్ ఇష్యూ రిజిస్టర్, పేషెంట్ రిసీవ్డ్ మరియు ఫిజికల్ గా బ్లడ్ స్టాక్ ని పరిశీలించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తములో గవర్నమెంటు బ్లడ్ బ్యాంక్ కు ఇచ్చిన 30% బ్లడ్ క్యాంప్ రికార్డు ని, మంత్లీ డోనర్స్ అండ్ మంత్లీ ఇష్యూ రిజిస్టర్ మరియు బ్లడ్ కలెక్షన్ రూమ్, క్రాస్ మ్యాచింగ్ రూమ్, కాంపోనెంట్ ప్రిపరేషన్ రూమ్, వైరల్ స్క్రీనింగ్ రూమ్, పరిశీలించడం జరిగినది.అలాగే రక్తదాన శిబిరాల నిర్వహణా ఎక్కువ చేయాలని, అందులో సేకరించినా వాటిలో 30% ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు ఇవ్వాలని , లేని పక్షములో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఏపీ సాక్స్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎల్. అలీ హైదర్ , ఎపిడమలజిస్ట్ యస్ .ఖాజా పాల్గోన్నారు.

క్షేత్రంలో జరిగిన నష్టాన్ని సరిదిద్దుతాం

ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ స్టేట్ చైర్మన్ కేకే చౌదరి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : గత నాలుగు రోజులుగా జ్యోతి క్షేత్రంలో జరుగుతున్న కట్టడాల కూల్చివేత దురదృష్టకరమని, క్షేత్రంలో జరిగిన నష్టాన్ని సరిదిద్దామని రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి అన్నారు. మంగళవారం ఆయన జ్యోతి క్షేత్రాన్ని సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి లోకేష్ తనను దూతగా పంపారని ఈ సందర్భంగా అన్నారు. ఇక్కడ అన్ని విషయాలు పూజారితో మాట్లాడానని అన్ని విషయాలు నోట్ చేసుకున్నాను. ఆలయంలో జరిగిన నష్టాలని కాపాడేందుకు కోసం తగిన కృషి చేస్తామని చెప్పారు. లోకేష్ మాట ఇచ్చారంటే నెరవేరుస్తారని, ప్రతిపక్ష ఇతర పార్టీలు రోజు ఒకరు వచ్చి ఏవేవో మాట్లాడుతున్నారని అది వారికి మంచిది కాదని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో విగ్రహాలను ధ్వంసం చేశారని ఆలయాలను కూల్చారని అలాంటివన్నీ మనం సరి చేసుకుంటూ వెళ్తున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ ప్రాంతం పులులు సంచరించే ప్రాంతంగా కొన్ని చట్టాలు ఉండవచ్చని వాటిని కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. నాలుగు రోజుల క్రితం జ్యోతి క్షేత్రంలో కొన్ని గదులను కొలిచారని ఈ విషయమై లోకేష్ ప్రభుత్వం తరపున క్షమాపణ చెప్పడం జరిగిందని అన్నారు. ఆలయాన్ని సందర్శించి పూజారితో అన్ని విషయాలు మాట్లాడానని, ప్రజల భక్తుల మనోభావాలను తెలుసుకున్నానని వాటిని పరిరక్షించడానికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. 1995వ సంవత్సరంలో కాశీనాయన క్షేత్రంలో పరమపదించిన అనంతరం ఇప్పటి అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు కాలంలో స్థానిక మంత్రి బిజీ వేముల వీరారెడ్డి ఆధ్వర్యంలో రహదారి విద్యుత్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఆలయ అభివృద్ధికి టిడిపి హయాంలోనే బాటలు ఏర్పడ్డాయని, నిత్య అన్నదానము లక్షల మంది భక్తులతో ఉన్న క్షేత్రం 2023 అటవీశాఖ అనుమతులు లేవంటూ భవనాలు తొలగించే దానికి అనుమతులు తీసుకొచ్చిందని, అయితే అప్పటి ప్రభుత్వం నాన్చుకుంటూ వచ్చి ఇప్పటి ఈ దుస్థితికి కారణమైందని అన్నారు టిడిపి హయాంలో ధర్మం పట్ల ఆలయాల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో మీరు గమనిస్తారన్నారు. గత ఐదు సంవత్సరాలలో స్థానిక ముఖ్యమంత్రి ఇక్కడ ఉన్నారని ఎమ్మెల్యే ఎంపీలు ఈ ఆలయాన్ని ఈ ఆలయంలో ఉన్న సమస్యలను సరిదిద్దలేకపోయారని అన్నారు. ఇప్పుడు కుటుంబ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూ ఉంటే వాటిని విమర్శించడం తగదని అన్నారు ఈ విషయమై స్థానిక టిడిపి నాయకులు రితీష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఈ విషయమై లోకేష్ గారు తన సొంత నిధులతో అయినా కొంచెం నిర్మాణాలను అన్నదాన పత్రాలను నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, చంద్రబాబు నాయుడు లోకేష్ పవన్ కళ్యాణ్ పురంధరేశ్వరి ఆధ్వర్యంలో ఆలయంలో అన్ని రకాల వసతులతో పూర్వపు అన్ని సౌకర్యాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి క్షేత్రం పూజారి మాట్లాడుతూ మంత్రి లోకేష్ తనతో ఫోన్లో మాట్లాడారని జ్యోతి క్షేత్రంలో జరిగిన దానికి చాలా బాధపడుతున్నానని ఇలాంటివి జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూస్తానని అన్నారు.

తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో గురువారం కలికిరి మండల రెవెన్యూ కార్యాలయాన్ని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ మెగా స్వరూప్ తనిఖీ చేశారు .ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మహేశ్వరి బాయ్ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ మెగా స్వరూప్ గారు, హెచ్ డి టి ,ఆర్ ఐ ,వి ఆర్ ఓ ల తో మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూముల రికార్డులకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అంతేకాకుండా ప్రజలకు, విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్స్ గురించి రైతుల భూములకు సంబంధించిన రీ సర్వే గురించి ,గ్రామాలలో జరుగుతున్న ఫ్రీ ఓల్డ్ సర్వే గురించి అన్ని సమస్యలను అడిగి తెలుసుకుని వీలైనంత త్వరగా తిన ఆ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశాలను జారీ చేసినట్లు తాసిల్దార్ తెలిపారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కుడ చైర్మెన్ భూమి పూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని దేవమాచుపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులు 5 లక్షల రూపాయలతో 100 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఉదయం కడప(కుడ) అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధ్వంసకర పాలనలో అడుగడుగునా గుంతల రోడ్లతో ప్రజలు నరకం అనుభవించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చి ప్రగతికి బాటలు వేశారన్నారు.దశల వారీగా అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అందరికీ మేము అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి,రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు,బాలు రామాంజులు,పంచాయితీరాజ్ ఎఇ జగదీష్,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ లో జరిగిన చర్చలు విఫలం

జిల్లా ప్రెసిడెంట్ సి.విజయ్

విశాలాంధ్ర-కడప : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ రాష్ట్ర ఫీల్డ్ ఉద్యోగులు ఈనెల 10వ తారీకు సోమవారం విధులు బహిష్కరించి సానుకూల శాంతియుతంగా నిరసనలు తెలియజేయాలని రాష్ట్ర యూనియన్ నిర్ణయం తీసుకుందని జిల్లా ప్రెసిడెంట్ సి.విజయ్ బుధవారం విశాలాంధ్ర తో మాట్లాడుతూ తెలిపారు. ట్రస్ట్ అధికారుల నుండిచర్చలకు పిలుపు రావడంతో ఈరోజు చర్చలు జరిగాయి ట్రస్ట్ లో జరిగిన చర్చలు విఫలం క్యాడర్ ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగిగ గుర్తించటం ప్రభుత్వానికి ఫైల్ పెడతామన్నారు. ట్రస్టు పరిధిలో ఉండే సమస్యలన్నీటిని క్లియర్ చేస్తామన్నారుఅందుకు రాష్ట్ర నాయకులు ఒప్పుకోలేదన్నారు. 16.03.2025 లోపు క్యాడర్ అమలు చేసి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగిగా గుర్తించినటువంటి జీవో విడుదల చేయకుంటేలి 17.03.2025 సోమవారం డీసీ ఆఫీస్ 24.03.2025 సోమవారం డీసీ ఆఫీస్ 27.03.2025 గురువారం ట్రస్ట్ ఆఫీస్ మంగళగిరి దగ్గర సానుకూలంగా విధులు బహిష్కరించి శాంతియుత నిరసనలు కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులకు రిప్రెసెంటేషన్ అందించడం జరిగింది.రాష్ట్ర నాయకులకు మరియు వివిధ జిల్లాల నుండి జిల్లా ప్రెసిడెంట్స్ డియం మరియు టీల్ ఓఎ, డీఈఓల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.